# భయం

ఇంద్రగంటి జానకీబాల




దాను కాగితాల్లో తలదూర్చి వనిలో పూర్తిగా మునిగిపోయి ఉన్నాడు. అతనికి అప్పగించిన వనలాంటిది మరి. అది అర్జెంట్‌గా మర్నాటికి పూర్తయి తీరాలి. రెండు రోజులు విశ్రాంతి లేకుండా చేసినా పూర్తి కా దది. కానీ పరిస్థితి అలాటిది ,. అందుకే వంచిన తల ఎత్తకుండా రకరకాల అంకెలు కూడుకుంటూ, తీసివేస్తూ, భాగారిస్తూ పర్సంటేజ్‌లు కట్టుకుంటూ, పైనలు లెక్కేస్తూ ఎలక్ట్రానిక్ కాలిక్యులేటర్ మీద చకచకా వని సాగిస్తున్నాడు దాను.

ఆ రోజు అసలు టైముకన్నా గంట ముందు వద్దామనుకున్నాడు కానీ రావాల్సినదానికంటే అరగంట లేటుగా వచ్చాడు. ఆఫీసుకు బయలుదేరబోతుంటే అతని కూతురు సుభద్రకి విపరీతమైన కడుపు నొప్పి వచ్చి విలవిల్లాడిపోయింది. చూస్తూ చూస్తూ రాలేక, వీథి చివర డాక్టరు దగ్గరికి తీసుకెళ్లి మందు ఇప్పించి వచ్చేసరికి ఇంత ఆలస్యమైంది.

దాను వేగంగా వని చేసుకుపోతున్నా ఏవో కొన్ని ఆలోచనలు అంతర్లీనంగా సాగుతున్నాయి. పొట్టకూటికి పట్నమైతే వచ్చాడు కానీ, అతని మనను, ఆలోచన పుట్టి పెరిగిన పల్లెటూరి చుట్టూనే తిరుగుతున్నాయి. అందుకే అతనికి పట్టణవానవు పోకడలు పెద్దగా వంటబట్టలేదు. ఎ నమయాని కా మాటలాడి జీవితాన్ని గడుపుకునే నేర్పు లేదు. పైగా బాగా భయస్తుడు. పిల్లిని ను సె వులని భయపడే రకం. ఇతని అమాయకత్వం, మెతకతనం చూసి అ న్య దాను కొడుకుని అతని దగ్గర పెట్టుకుని శ్రద్ధగా చదివిన

దానుకి ఎప్పుడూ న లో అన్నగా కృతజ్ఞత, ఒక్కగా న కొడుకు మీద పెనవేసుకుని ఉంటా

ఎవరో వచ్చి త టేబులు ద గా నిలబడినట్లై దాను తలెత్తి చూశాడు. ఎదురుగా వరహాలు - అబ్బ! ఏనాటి వరహాలు! ఒక్కసారి తన ఊరు కళ్ల ముందు కదిలింది దానుకి. ఎక్కడినుంచి ఊడిపడ్డాడు? అవును, ఇక్కడే ఎక్కడో ఉన్నట్లు చెప్పా డామధ్య. తను కలిసీ చాలా కాలమైంది. అకస్మాత్తుగా వరహాలు ఇలా రావడం కొంచెం ఇబ్బందిగా అనిపించింది - చేతిలో ఉన్న పని వల్ల. కానీ చిన్ననాటి మిత్రుడు, తన ఊరివాడు కావడం వల్ల దాను ముఖంలో ఆనందమే కొట్టొచ్చినట్లు కనబడింది.

"ఏమి టిలా వచ్చావ్?" అప్యాయంగా అతని చేతి నందుకున్నాడు.

"ఓ చిన్న వనుండి వచ్చాను. ఒక్కసా రలా బయటకు రా, పది నిముషాలు!"

దాను ఇబ్బందిగా ముఖం పెట్టాడు. "వరవాలేదు, ఇక్కడే కూర్చుని మాట్లాడుకుందాం!" అన్నాడు.

"నో! నో! వెంటనే రా, మళ్లీ ఓ వది నిముషాల్లో వచ్చేద్దువు కాని!" అన్నాడు వరహాలు.

"ఏమైనా ప్రత్యేకంగా మాట్లాడాలా?" నందేహంగా అడిగాడు దాను.

"రద్దూ, మరేం వరవాలేదు!"

దాను అటూ ఇటూ చూశాడు. ఉదయం వచ్చినప్పటి నుంచి సీట్లోంచి కదలలేదు. వరహాల్ని మరీ కాదనలేక లేచాడు.

"చాలా అర్జెంట్ వర్క్ ఉంది, వెంటనే వచ్చేయాలి!" అన్నాడు. వరహాలు వెంట

కదులుతూ - తనలో తను అనుకుంటున్నట్లు.

ఇద్దరూ గబగబా అడుగులు వేశారు. ముందు వరహాలు, కాస్త వెనకగా దాను. ఇద్దరూ రెండు నిముషాల్లో లిఫ్టులో గ్రౌండ్ ఫ్లోర్‌లోకి వచ్చేశారు. అనుకున్నదానికంటే వేగంగానే వాళ్లా ఏడంతస్తుల మేడ గేటు దాటారు.

అంతా ఒకటే జనం! గోలగా ఉంది. ఎవరి గురించి ఎవరూ పట్టించుకునే స్థితిలో లేరు. అది మంచి బిజినెస్ టైము.

"వరహాలూ! ఏమి టా పరుగూ, హడావుడీ!" అన్నాడు దాను.

"అబ్బే! అదేం లేదు. నువ్వు త్వరగా వచ్చేయ్యాలన్నావు కదాని, ఓ మాంఛి చాయ్ తాగుతూ మాట్లాడుకుందాం!"

వరహాలు నవ్వుతూ ఆటో పిలిచాడు. దగ్గరలో ఉన్న ఒక రెస్టారెంట్ దగ్గర దిగారు. బిస్కెట్లు, టీ తాగుతూ కబుర్లలో పడ్డారు. దాను ఎప్పుడో తిన్న తిండి - కడుపులో ఆహారం పడి, వెచ్చని టీ గుండెల్లో దిగగానే హుషారొచ్చింది.

"నిజాని కీవేళ చాలా బిజీగా ఉంది. రేపైతే హాయిగా, ఫ్రీగా మాట్లాడుకునేవాళ్లం" అన్నాడు దాను.

ఇద్దరి మధ్యా చిన్ననాటి కబుర్లు హుషారుగా సాగుతున్నాయి.

"నీకు గుర్తుందా! ఒకసారి నేను చెర్లో మునిగి కొట్టుకుపోతుంటే నువ్వు ఈత కొట్టుకుంటూ వచ్చి నన్ను రక్షించావు!" అన్నాడు వరహాలు.

"ఏమిటీ! నీ కింకా గుర్తుం దా సంగతి!" దాను ఆశ్చర్యంతోపాటు ఆనందంగా అన్నాడు.

వరహాలు నవ్వి వాచీ చూసుకున్నాడు. దాను కూడా టైము చూసుకుని, "మరి వెళ్తాను!" అన్నాడు.

"సరే, మళ్లీ కలుద్దాం!" అంటూ వరహాలు వేగంగా అడుగులేస్తూ జనంలో కలిసిపోయాడు. అప్పటికే అనుకున్నదానికంటే ఎక్కువ టైమే అయిందని దాను కూడా రెండడుగులు వేసి ఆటో ఎక్కేశాడు.

ఆటో సడన్‌గా ఆగింది. దూరంగా పెద్ద మంటలు! పొగలు! హాహాకారాలు! జనం ఎదురు పరుగెత్తుకొస్తున్నారు.

ఆటో డ్రైవరు ఎవరినో అడిగాడు -


"... భవనంలో బాంబులు పేలాయి. బిల్డింగ్ కూలిపోయింది!"

ఒకరి మాట ఒకరికి వినిపించనంత గోలగా ఉంది. ఒక్కసారి గుండె ఆగి మళ్లీ కొట్టుకోవడం మొదలుపెట్టింది దానుకి. అతి వేగంగా, మరీ వేగంగా అతని గుండె ఇష్టమొచ్చినట్టు డబడబలాడిపోసాగింది.

దాను ఉన్నట్టుండి ఆటోలోనుంచి దూకి పరుగు లంఘించుకున్నాడు. ఎంత వెర్రిగా, ఎంత ఆవేశంగా, ఎంత భయంతో అతను పరుగు పెడుతున్నాడో అతనికే తెలియదు. అతన్నీ అతని పరుగునీ పట్టించుకునే వా రెవ్వరూ లేరక్కడ.

అవును -

అదే భవనం. అరగంట క్రితం అయిదో అంతస్థులో అతను కూర్చుని పని చేసిన భవనం! కూలిపోయింది నేలమట్టంగా! మంటలు రేగుతున్నాయి. జన ఘోష ఆకాశా న్నంటుతోంది. చెవులు చిల్లులు పడే శబ్దం. గుండెలాగిపోయే భయం! పోలీసుల, ఫైర్ డిపార్ట్‌మెంట్ వాళ్ల




అలారమ్‌ల మోత! దానుకి ఒక్కసారి బుర్ర శూన్యంగా అయిపోయింది. గుండె బరువెక్కి కళ్లు తిరిగిపోయాయి. తృటిలో తప్పిన మరణం అతన్ని గడగడలాడించింది. అంతే! అతను అలాగే కుప్పకూలిపోయాడు!

*** *** ***

కమల భర్తని చూసి ఆశ్చర్యపోయింది. అంతలోనే గుండె పగిలే ఆనందం ఆమెని ఊపేసింది. బాంబు పేలుడులో ఇరుక్కున్నాడని వార్త తెలిసి ఆమె కంటికి మింటికి ఏకధారగా ఏడుస్తూవచ్చింది. కానీ దాను ఒంటిమీద చిన్న గాయం కూడా లేదు.

"అతనికి ప్రాణ గండం తప్పింది. సివియర్ హార్ట్ ఎటాక్! లక్కీ! కానీ మళ్లీ రాకుండా చూసుకోవాలి!"

అతని కప్పుడే స్పృహ వచ్చింది. భార్య కళ్లల్లోకి చూసిన దాను కళ్లల్లో కన్నీటి పొర చూసి కమల కలవరపడింది. నెమ్మదిగా అతని చేతిని తన చేతిలోకి తీసుకుని ధైర్యం ఇస్తూ ప్రేమగా నిమిరింది.

**** **** ****



**బడి ఉండదని?**

"కొత్త క్యాలెండరులో అన్ని తేదీలకు ఎర్ర రంగు ఎందుకు వేస్తున్నావ్?"

"నువ్వే చెప్పావు కదమ్మా ఎర్ర రంగు తేదీలలో బడి ఉండదని!"

బాగాపురం నాగేశ్వరరావు [గద్వాల్]

దాను మనసు నిండా ప్రశ్నలే. బుర్ర పెద్ద కార్ఖానాలా సమ్మెట దెబ్బలతో బాధాకరంగా తయారైంది. అన్నీ భయాలే! అస్తమానం గుర్తుకొస్తున్న వరహాలు ముఖం అతన్ని మరీ భయపెడుతోంది. మళ్లీ అంతలోనే అదే ముఖం అభయమిస్తున్నట్లు అనిపిస్తోంది. ఒక్కో క్షణం అయోమయంగా, భయంగా అనిపిస్తోంది.

"మీ రేం ఆలోచనలు పెట్టుకోకండి. ఆందోళన పడకండి. మీ కేం భయం లేదు!" అంటూ డాక్టర్లు ధైర్యం చెప్పారు.

ఆ బాంబుల పేలుడులో నూట తొంభై ఎనిమిది మంది చనిపోయారు. అయిదు వందల మంది గాయపడ్డారు. చనిపోయినవారి సంఖ్య నూట తొంభైతొమ్మిది కావాల్సింది. కానీ తను మృత్యువు నుండి తప్పించుకున్నాడు. ఎలా? ఎలా?? సరిగ్గా వరహాలు ఆ సమయానికొచ్చి తనను తీసుకెళ్లాడు బయటకి. ఎందుకు? అతని కేమైనా తెలుసా? ఏమో? ఆ ఊహే అతన్ని దడదడ లాడిస్తోంది.

పది రోజుల్లో ఎన్నెన్నో వార్తలు దానుకి చేరాయి. తనకి అత్యంత ముఖ్యమైన పని అప్పగించిన మేనేజర్ చనిపోయాడు. కంపెనీ కాగితాలు బుగ్గి బూడిదైపోయాయి. తను ? ? తను మాత్రం ... అంతకంటే ఆలోచించే స్థితిలో దాను లేడు. వరహాలు గురించి వాకబు చేద్దామన్నా పిచ్చి భయం.

"మీ రా సమయానికి కింద కెలా వచ్చారా అన్నదే దైవ లీల. నిజంగా దేవుడే మిమ్మల్ని వెంటపెట్టుకుని తీసుకెళ్లి రక్షించి ఉంటాడు." - ఈ మాటలు అతని భార్య కమల సుమారు లక్షసార్లు అని ఉంటుంది. ఈ మాటలు విన్నప్పుడల్లా వరహాలు గుర్తుకొచ్చి దాను మరింత భయపడిపోతున్నాడే తప్ప, తనకు చావు తప్పినందుకు ఆనందపడలేకపోతున్నాడు.

వరహాలుకి ఈ బాంబుల పేలుడుతో సంబంధం ఉందా? ఏమో, తన కేం తెలును? ఏమీ లేకపోతే తనను మాత్రం ఎందుకు పిలుచుకెళ్లాడు? ఛ!

ఒక్కొక్కప్పుడు భార్యతో తన భయం, బాధ చెప్పుకుందా మనిపించినా ధైర్యం చాలేది కాదు. కమలకి లోకజ్ఞానం తక్కువని అత నభిప్రాయం. ఆమె తెలియక ఈ మాటలు నలుగురి దగ్గరా అన్నదంటే ప్రచారమై పెద్ద గొడవైపోతుంది. అమ్మో! అందుకే దాను పెదవి విప్పలేదు.

వార్తలు పేపర్లనిండా ఫోటోలతో వచ్చేశాయి. ఏవేవో ఊహాగానాలు, వార్తలు, రాజకీయ వ్యాఖ్యానాలు, ఆవేశాలు, పోలీసు బృందాల పరిశోధనలు - ఇలా ఎన్నో !

దానుని కనీసం రెండు నెలలు బెడ్ రెస్ట్ తీసుకోమన్నారు. ప్రమాదంలో చిక్కుకుని ప్రాణాలు పోగొట్టుకున్నవారి కుటుంబాలకి, అంగవైకల్యంతో బయటపడినవారికీ ప్రభుత్వం నష్టపరిహారాలు చెల్లించింది. దాను అటు వైపు కూడా కన్నెత్తి చూడలేదు.

కమల మాత్రం "దుర్ఘటన చూసి గుండెపోటు తెచ్చుకున్నవారి కేమీ నష్టపరిహారం ఇవ్వరా!" అంటూ వాపోయింది.

ఆ ప్రశ్నకి జవాబు దాను మౌనమే.

దాను నెమ్మదిగా లేచి ఇంట్లో తిరుగుతున్నాడు. విషవాయువు సోకి అకాలంగా మాడిన చెట్టు కొమ్మలా కదులుతున్నాడు. తెల్లగా పాలిపోయి, నీరు లేని మేఘంలా మసలుతున్నాడు. అయినా అతని గుండె నిండా భయమే. అయితే ఆ భయాన్ని ఇముడ్చుకోగల శక్తి ఆ గుండెకి లేదు. అదుపు చేసుకోలేని భయం! విపరీతమైన భయం! కబళించబోయిన మృత్యువు కరుణించిన భయం!

త నేదో దాస్తున్నా ననే భయం. ఏం దాస్తున్నాడో తెలియని భయం. తన కేమీ తెలియదనే భయం! తెలియదని చెప్తే ఎవరూ నమ్మరనే భయం! ఎవరో దేశద్రోహులు చేసిన దుర్మార్గం నుండి త నెలా ప్రాణాలు కాపాడుకున్నాడు? ఏమో! ఆ వరహాలు ఆ గూండా గ్రూపులో మనిషా? ఏమో - మళ్ళీ భయం! అసలు వరహా లెవరు? తన చిన్ననాటి మిత్రుడు. ఇప్పు డెక్కడుంటాడు? ఏమో?

ఆ క్షణంలో త న్నెందుకు అక్కడ్నించి తప్పించాడు?

"ఏమో!"

అతని ఉద్యోగ మేమిటో? వ్యాపార మేమిటో? ఏమో? ఏమో?

ఏదో చెప్పాడు. తన కిప్పుడు గుర్తుకు రావడంలేదు. కానీ గుర్తురావడం లే దంటే ఎవరైనా నమ్ముతారా? కనీసం కమల కూడా నమ్మదు.

ఒక్కసారిగా - విపరీతమైన నీరసం ఆవహించింది. మంచం మీద వాలిపోయాడు. కమల గాభరాగా వచ్చి "ఏమైంది?" అంది.

అత నేమీ లేదని సైగ చేసి కళ్ళు మూసుకున్నాడు.

**** **** *****

దానుకి ఆరోగ్యం బాగుపడినట్లే గానీ అత నేం చేయలేకపోతున్నాడు. అతని మానసిక రోగానికి డాక్టర్లేం మందులివ్వగలరు?

"ధైర్యంగా ఉండండి! జరిగిపోయిం దేమీ ఆలోచించకండి! అన్నీ మన మంచికే అనుకోవాలి!" అంటూ ఎన్నో విధాల అందరూ ధైర్యం చెప్పారు.

దానుని వెతుక్కుంటూ కంపెనీ యజమాని వచ్చాడు. జబ్బు పడిన దానుని చూసి ఎంతో బాధపడి, పది వేలు ఇచ్చి ధైర్యం చెప్పాడు. మేనేజర్ చనిపోయి నందు కెంతో బాధపడ్డాడు.

"మన కంపెనీలో పనిచేసే అందరూ పోయారు - ఒక్క మున్నీరాం కాలూ, చెయ్యీ పోయి బతికాడు.



డమ్మీ !

"అమ్మను మమ్మీ అంటారుగా మరి నాన్నను ఏమంటారు టింకూ!"

"డమ్మీ అంటారు, సార్!"

---

## తప్పులే ఒప్పు !

సేల్స్‌మేన్ ఎంపిక జరుగుతోంది.

"మన ప్రస్తుత ప్రధానమంత్రి ఎవరు?"

"మురార్జీ దేశాయ్!"

"తప్పు."

"అమెరికా రాజధాని ఏది?"

"టోక్యో!"

"జవాబులు తప్పే అయినా నిన్ను సెలెక్ట్ చేస్తున్నాను."

ఆ అభ్యర్థి ఆశ్చర్యపోయాడు.

"మరేమీ లేదు, ఉన్నది ఉన్నట్టుగా చెప్పేవాడు సేల్స్‌మెన్ ఉద్యోగానికి పనికిరాడు. అందుకే నిన్ను సెలెక్ట్ చేశాం!" అసలు నిజం బయటపెట్టాడు.

మాలిక్ [కందుకూరు]

మిమ్మల్ని ఎవరో వచ్చి బయటకు తీసుకెళ్లారటగా! నేను ఊళ్లో లేను!" అన్నా డాయన.

దాను గుండె దడదడ లాడింది.

"నా కోసం ఎవరో వచ్చారని ఎవరు చెప్పారు?" అన్నాడు హీన స్వరంతో.

"మున్నీరాం చెప్పాడు. నువ్వొక్కడివే అదృష్టవంతుడి వనుకున్నాం!"

కాసేపు ఉండి వెళ్లిపోయాడు. దాను మళ్లీ కుప్పకూలిపోయాడు. దానులో గాభరా మళ్లీ మొదలైంది. ఇలా ఇలా ఆరా తీయడంలో వరహాలు పేరు వస్తుంది. తీసుకెళ్లి తనను సిబిఐ వాళ్ల చేతుల్లో పడేస్తారు. వాళ్లు 'వరహాలు అంటే ఎవరు? నీ కెప్పటినుండీ తెలుసు? నువ్వు ఇంతక్రితం ఎప్పుడు కలుసుకున్నావు? ఎక్కడ? అప్పు డేం మాట్లాడుకున్నారు? " అలా అలా ... లాకప్‌లు, లాఠీలు - అతని మనసుని చిత్రవధ చేయడం మొదలుపెట్టాయి.

**** ***** *****

"వరహాలు ఎవరు?" అనడిగింది కమల కాఫీ గ్లాసు అందిస్తూ.

తాచుపాముని ఎవరో మీదకి విసిరినట్లు ఉలిక్కిపడ్డాడు దాను. కాఫీ అందుకుంటున్న అతని చెయ్యి వణికింది.

"ఏం? ఎందుకు?" అన్నాడు.

"ఏం లేదు, రాత్రి నిద్దట్లో మీరు చాలాసార్లు వరహాలు, వరహాలు అన్నారు. అందుకని అడిగాను" అంది అతి మామూలుగా.

"ఎవడో మా కంపెనీ కస్టమర్. వాడికీ, నాకూ ఏమిటీ సంబంధం? ఎప్పుడో వస్తూంటాడు, పోతూంటాడు!" అన్నాడు మరింత గాభరా పడిపోతూ చిరాకుగా ముఖం పెట్టి.

ఆమె అదేమీ పట్టించుకోలేదు. "ఊరికే అడిగా, ఏముంది దానిలో!" అంటూ తేల్చేసింది.

దాను బుర్రలో మళ్లీ ఆలోచనలు సుళ్లు తిరగడం మొదలుపెట్టాయి. వాడు నా ప్రాణం తీయడానికే వచ్చాడు. త నెంత దాచుకుందామన్నా ఈ గుండెలో దాచలేకుండా ఉన్నాడు. అది ఏదో ఒక రోజున భళ్లున బద్దలవుతుంది. అప్పుడైనా తనకు కష్టాలు తప్పవు. తన కీ ప్రాణం మీద తీపి లేదు. ఈ బతుకు మీద ఆశ, మమకారమూ లేవు. కానీ ఈ భయాన్ని తట్టుకోగల శక్తి లేదు. ఇంతకంటే చావే నయం! అందరి దృష్టిలో దోషిగా, మాఫియా ముఠాల మనిషికి మిత్రుడుగా అవమానాలు పొంది బతకడం కంటే చచ్చిపోవడమే నయం! ఈ వేళ మున్నీరాం, కాకపోతే రేపు మరొకడు చెప్తాడు. అవును, వరహాలుకి బాంబులు పేలతాయని తెలుసు. తనను ఒక పథకం ప్రకారం వచ్చి తప్పించాడు.

"నాన్నా! అనుమానితుల ఫోటోలు వేశారు పేపరులో, చూశారా!" అంటూ అతని కూతురు సుభద్ర పేపరు తీసుకొచ్చి చూపించింది.

దాను ఆత్రంగా బొమ్మలు చూద్దామని ఆరాటపడసాగాడు. కానీ ఒక్కొక్క బొమ్మా మనకమనగ్గా - అతని గుండెలో భయం - వరహాలు ఫోటో తప్పక ఉంటుంది! తప్పక ఉంటుంది!

అతనికి అన్నీ వరహాలు ముఖాల్లాగే కనిపిస్తున్నాయి. కింద రాసినదేమిటో చదివే ధైర్యం లేదు. అంతే! భయంకరమైన గుండె నొప్పి, బరువు! ఊపిరాడని అవస్థ! ఒళ్లంతా చమట ముద్ద! ఆయాసం!

"నాన్నా! నాన్నా!" అని, "అమ్మా! త్వరగా రా! నాన్నగారిని చూడు!" అంది సుభద్ర ఏడుపు గొంతుతో.

ఎవరో చెరువులో మునిగిపోతుంటే తను వేగంగా ఈదుకుంటూ పోతున్నాడు రక్షించడానికి. కానీ ... కానీ ... కానీ గుండెల్లో విపరీతమైన నొప్పి!

"మొదటిసారే సివియర్‌గా వచ్చింది. సెకండ్ ఎటాక్ తట్టుకోవడం కష్టమైంది!" అన్నారు డాక్టర్.

★